# 12 నిమిషాలు తగ్గిన ఇండియన్ 2 మూవీ రన్‌టైమ్.. డిజాస్టర్ టాక్ తర్వాత మేకర్స్ కీలక నిర్ణయం

ఇండియన్ 2 మూవీ రన్ టైమ్ తగ్గింది. ప్రేక్షకులతోపాటు అన్ని వర్గాల నుంచి వచ్చిన నెగటివ్ టాక్ తో మేకర్స్ ఈ కీలక నిర్ణయం తీసుకోవడం గమనార్హం.12 నిమిషాలు తగ్గిన ఇండియన్ 2 మూవీ రన్‌టైమ్.. డిజాస్టర్ టాక్ తర్వాత మేకర్స్ కీలక నిర్ణయం ఇండియన్ 2.. తెలుగులో భారతీయుడు 2.. ఎప్పుడో 28 ఏళ్ల కిందట వచ్చిన సినిమాకు సీక్వెల్ గా వచ్చి తీవ్రంగా నిరాశపరిచిన సినిమా ఇది. బాక్సాఫీస్ దగ్గర బోల్తాపడి డిజాస్టర్ టాక్ సంపాదించింది. ఈ నేపథ్యంలో థియేటర్లలో ఐదు రోజుల పాటు సినిమా ఆడిన తర్వాత మేకర్స్ మూవీ రన్‌టైమ్ ను తగ్గించడం గమనార్హం.12 నిమిషాలు తగ్గిన రన్‌టైమ్ఇండియన్ 2 మూవీ రన్‌టైమ్ ఏకంగా 12 నిమిషాలు తగ్గించినట్లు మేకర్స్ లైకా ప్రొడక్షన్స్ తన ఎక్స్ అకౌంట్ ద్వారా వెల్లడించింది. మీ మాట మేము విన్నాము.. ఇప్పుడు ఇండియన్ 2 మూవీ 12 నిమిషాలు తగ్గింది.. ట్రిమ్ చేసిన వెర్షన్ చూడండి అని కొత్తగా రిలీజ్ చేసిన పోస్టర్ పై రాశారు. ఇక ఈ పోస్టర్ ను షేర్ చేస్తూ.. "ఇండియన్ 2 తగ్గించిన వెర్షన్ ను చూడండి. 12 నిమిషాలు తగ్గిన వెర్షన్ ను మీ ముందుకు తీసుకొచ్చాం. మీ దగ్గర్లోని సినిమాస్ లో చూడండి" అనే క్యాప్షన్




ఉంచారు.నిజానికి

ఇండియన్ 2 మూవీ ఏకంగా 3 గంటల 5 నిమిషాల నిడివితో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే తొలి షో నుంచే ఎక్కడ చూసినా నెగటివ్ టాక్ వినిపించింది. 1996లో వచ్చిన భారతీయుడు సినిమా ఎంతటి సంచలనం సృష్టించిందో ఈ సీక్వెల్ అంతటి డిజాస్టర్ గా మిగిలిపోయింది. రన్ టైమ్ తగ్గించి దిద్దుబాటు చర్యలకు దిగినా.. ఇప్పటికే చాలా నష్టం జరిగిపోయింది.ఇండియన్ 2 బాక్సాఫీస్ఇండియన్ 2 మూవీ ఐదు రోజుల్లో ఇండియాలో కేవలం రూ.65 కోట్లు మాత్రమే రాబట్టింది. ఇందులో తమిళనాడు నుంచే రూ.45 కోట్లు వచ్చాయి. హిందీ బెల్ట్ నుంచి రూ. 4.65 కోట్లు, తెలుగు వెర్షన్ నుంచి రూ. 14.95 కోట్లు వరకు ఉన్నాయి.ఇండియాలో 5 రోజుల్లో రూ. 74.34 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించిన ఇండియన్ 2 సినిమా వరల్డ్ వైడ్‌గా రూ. 116.34 కోట్ల గ్రాస్ వసూళ్లు కొల్లగొట్టింది. ఇక ఇండియన్ 2 సినిమా తెలుగు రాష్ట్రాల్లో రూ. 25 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్ సాధించాలి. కానీ, సినిమాకు రూ. 14.95 కోట్లు వచ్చాయి. కాబట్టి తెలుగు రాష్ట్రాల్లో భారతీయుడు 2 హిట్ కావాలంటే రూ. 10.5 కోట్లు సాధించాల్సి ఉంటుంది.



# మళ్లీ థియేటర్లలోకి గబ్బర్ సింగ్ సినిమా..

# ఆ స్పెషల్ డే రోజున..



గబ్బర్ సింగ్ సినిమా మళ్లీ థియేటర్లలోకి వచ్చేస్తోంది. ఈ మూవీ రీ-రిలీజ్ డేట్ ఖరారైంది. పవన్ కల్యాణ్ పుట్టిన రోజున ఈ చిత్రం థియేటర్లలో ప్రదర్శితం కానుంది. మళ్లీ థియేటర్లలోకి గబ్బర్ సింగ్ సినిమా.. ఆ స్పెషల్ డే రోజున.. పపర్ స్టార్ పవన్ కల్యాణ్ సినీ కెరీర్లో గబ్బర్ సింగ్ చిత్రానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. కొన్నేళ్లపాటు వరుసగా ప్లాఫ్?లు ఎదురైన సమయంలో ఆ మూవీ బంపర్ బ్లాక్?బస్టర్ కొట్టింది. 2012లో వచ్చిన గబ్బర్ సింగ్ మూవీ సూపర్ హిట్ అయింది. పవన్ కల్యాణ్ మేనరిజమ్స్, డైలాగ్స్, యాక్షన్ ప్రేక్షకులను ఊపేశాయి. ఈ చిత్రానికి హరీశ్ శంకర్ దర్శకత్వం వహించారు. గబ్బర్ సింగ్ చిత్రం ఎప్పటికీ పవన్ అభిమానులకు గుర్తుండిపోతుంది. అలాంటి చిత్రం ఇప్పుడు మళ్లీ వెండితెరపైకి వస్తోంది. ఈ మూవీ రీ-రిలీజ్ కానుంది. పవన్ పుట్టిన రోజున..ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సెప్టెంబర్ 2వ తేదీన తన 56వ పుట్టిన రోజు జరుపుకోనున్నారు. ఈ సందర్భంగానే గబ్బర్ సింగ్ మూవీ స్పెషల్ షోలు ఉండనున్నాయి. సెప్టెంబర్ 2న ఈ మూవీ థియేటర్లలో రీ-రిలీజ్ కానుంది. ఈ విషయంపై అధికారిక ప్రకటన వచ్చేసింది.గబ్బర్ సింగ్ మూవీని సెప్టెంబర్ 2న రీ-రిలీజ్ చేస్తోంది అనుశ్రీ ఫిలిమ్స్. దీనిపై పోస్టర్ కూడా వచ్చింది. మొత్తంగా ఈ బ్లాక్?బస్టర్ చిత్రాన్ని ఫ్యాన్స్ మరోసారి చూడవచ్చు. ఈ చిత్రం రీ-రిలీజ్?కు హంగామా భారీ స్థాయిలో ఉండడం పక్కా.డిప్యూటీ సీఎం అయ్యాక..ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచ ఎమ్మెల్యేగా గెలిచారు. ఉపముఖ్యమంత్రి పదవి చేపట్టడటంతో పాటు గ్రామీణాభివృద్ధి సహా మరిన్ని కీలక శాఖల మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. దీంతో పవర్ స్టార్ చేయాల్సిన సినిమాలకు బ్రేక్ పడింది. మళ్లీ ఆయనను వెండితెరపై చూసేందుకు మరింత సమయం పడుతుందని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. అయితే, ఆలోగానే గబ్బర్ సింగ్ రీ-రిలీజ్ అవుతుండటంతో ఫుల్ ఖుషీలో ఉన్నారు. వెండితెరపై మళ్లీ ఈ సూపర్ హిట్ మూవీని చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. దీంతో సెప్టెంబర్ 2న స్పెషల్ షోలకు ఫుల్ డిమాండ్ ఉండడం ఖాయంగా కనిపిస్తోంది.గబ్బర్ సింగ్ చిత్రం 2012 మే 11వ తేదీన థియేటర్లలో రిలీజ్ అయింది. ఈ మూవీలో గబ్బర్ సింగ్ అనే పవర్ ఫుల్ పోలీస్ క్యారెక్టర్ చేశారు పవన్. ఈ చిత్రంలో పవర్ స్టార్ స్వాగ్, యాక్షన్, మేనరిజమ్?లతో పాటు కామెడీ టైమింగ్ కూడా ప్రేక్షకులను అలరించాయి. ఈ మూవీలో పవన్ చెప్పిన కొన్ని డైలాగ్స్ ఐకానిక్?గా నిలిచిపోయాయి. తన ఎనర్జీతో పవన్ అదరగొట్టేశారు. డైరెక్టర్ హరీశ్ శంకర్ ఫుల్ ఎంటర్‌టైన్?మెంట్?తో ఈ మూవీని తెరకెక్కించారు. హిందీ మూవీ దబాంగ్?కు రీమేక్?గా కొన్ని మార్పులు చేసి ఈ చిత్రాన్ని రూపొందించారు.గబ్బర్ సింగ్ చిత్రానికి అప్పట్లోనే సుమారు రూ.150కోట్ల కలెక్షన్లు వచ్చాయి. బంపర్ హిట్?గా ఈ మూవీ నిలిచింది. పరమేశ్వర్ ఆర్ట్ ప్రొడక్షన్ పతాకంపై బండ్ల గణేశ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. గబ్బర్ సింగ్ మూవీకి దేవీ శ్రీప్రసాద్ పాటలు కూడా పెద్ద బలంగా నిలిచాయి.కాగా, పవన్ స్టార్ పవన్ కల్యాణ్ చేతిలో ప్రస్తుతం మూడు సినిమాలు ఉన్నాయి. ఓజీ, హరిహర వీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాలను ఆయన చేయాల్సి ఉంది. అయితే, మూడు నెలలు పూర్తిగా తన మంత్రిత్వ శాఖల బాధ్యతల తర్వాత వీలైనప్పుడు షూటింగ్?లను చేస్తానని పవన్ కల్యాణ్ ఇటీవల చెప్పారు. ప్రజాసేవకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. అంగీకరించిన సినిమాల వరకు పూర్తి చేస్తానని అన్నారు. ఆయన లైనప్?లోని ఉస్తాద్ భగత్ సింగ్ శంకరే డైరెక్టర్.

## సాయిపల్లవికి తండేల్ టీం శుభాకాంక్షలు..



తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతోంది సాయిపల్లవి . బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ ఇటీవలే ప్రకటించిన ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో అందర్నీ వెనక్కినెట్టి మరో ఫిల్మ్‌ఫేర్‌కు ఎంపికైన విషయం తెలిసిందే. 2022 సంవత్సరానికిగాను విరాటపర్వం, గార్గి (2023 తమిళం) సినిమాలకు ఉత్తమ నటిగా ఫిల్మ్‌ఫేర్‌ని అందుకోనున్నది.ఈ సందర్భంగా సాయిపల్లవికి అభినందనలు తెలియజేస్తూ.. ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. తాజాగా శుభాకాంక్షలు తెలియజేస్తూ తండేల్ సెట్స్‌లో సాయిపల్లవితో కేక్ కట్ చేయించింది అల్లు అరవింద్ టీం. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తొలి సినిమా 'ప్రేమమ్', తొలి తెలుగు సినిమా 'ఫిదా', శ్యామ్‌సింగరాయ్, లవ్‌స్టోరీ సినిమాలకుగాను ఫిల్మ్‌ఫేర్‌లు అందుకున్న సాయిపల్లవి.. ఇప్పుడు మరోసారి ఫిల్మ్‌ఫేర్ అందుకోబోతూ అరుదైన రికార్డును సృష్టించింది.2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్ నాగచైతన్య హీరోగా నటిస్తున్నాడు.

## సిద్దు జొన్నల గడ్డ తెలుసు కదా షూట్‌లో జాయిన్ అయ్యేదెప్పుడంటే..?



టిల్లు 2 సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నల గడ్డ పాపులర్ స్క్రీన్ రైటర్ కోన వెంకట్ సోదరి నీరజ కోన డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. తెలుసు కదా టైటిల్‌తో వస్తోన్న ఈ చిత్రంలో రాశిఖన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. టిల్లు ఫ్రాంఛైజీలో టిల్లు 3 కూడా రాబోతుండగా.. స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేసే దశలో ఉంది టిల్లు టీం.సిద్దు జొన్నల గడ్డ మళ్లీ ఎప్పుడు షూటింగ్‌లో జాయిన్ అవుతాడోనంటూ తెగ చర్చించుకుంటున్న మూవీ లవర్స్ కోసం చాలా రోజుల తర్వాత తెలుసు కదా షూటింగ్ అప్‌డేట్ ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఆగస్టు 5న హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ షురూ కానుంది. ఈ షెడ్యూల్‌కు సంబంధించి సిద్దూ టీం త్వరలోనే వివరాలు వెల్లడించనుందని టాక్.ఈ చిత్రాన్ని పాపులర్ లీడింగ్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఈ మూవీలో కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. 30గా వస్తున్న ఈ మూవీకి ఎస్ థమన్ సంగీతం అందిస్తుండగా.. యువరాజ్ సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. స్టైలిష్ట్‌గా పాపులర్ అయిన నీరజ కోన ఈ సినిమాతో ఫిల్మ్ మేకర్‌గా అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.

# ప్రభాస్‌కు రూ.1000 కోట్ల సినిమాలు రొటీనే.. కానీ నాకు మాత్రం

## : అమితాబ్ బచ్చన్

ప్రభాస్ కు రూ.1000 కోట్ల సినిమాలు ఇవ్వడం రొటీన్ అయిపోయిందని, కానీ తనకు మాత్రం ఈ కల్కి 2898 ఏడీ చాలా ప్రత్యేకమని బాలీవుడ్ సీనియర్ నటుడు అమితాబ్ బచ్చన్ అన్నాడు.ప్రభాస్‌కు రూ.1000 కోట్ల సినిమాలు రొటీనే.. కానీ నాకు మాత్రం..: అమితాబ్ బచ్చన్ కల్కి 2898 ఏడీ మూవీ సక్సెస్ పై బాలీవుడ్ నటుడు, ఈ మూవీలో అశ్వత్థామ పాత్ర పోషించిన అమితాబ్ బచ్చన్ స్పందించాడు. బుధవారం (జులై 17) అతడు ప్రత్యేకంగా వీడియో రిలీజ్ చేశాడు. ప్రభాస్ కు ఇలా రూ.1000 కోట్ల సినిమాలు అందించడం రొటీన్ గా మారిపోయినా.. తనకు మాత్రం ఇది చాలా ప్రత్యేకమైందని అనడం విశేషం.కల్కి 2898 ఏడీ సక్సెస్‌పై బిగ్ బీ ఏమన్నాడంటే..కల్కి 2898 ఏడీ మూవీ ఈ మధ్యే రూ.1000 కోట్ల కలెక్షన్ల అరుదైన మార్క్ అందుకోవడంపై ఈ మూవీలో నటించిన స్టార్లందరూ వరుసగా వీడియోలు రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా అశ్వత్థామ అమితాబ్ బచ్చన్ కూడా మేకర్స్ కు థ్యాంక్స్ చెబుతూ ఓ వీడియో రిలీజ్ చేశాడు. ఇంతటి పెద్ద సినిమాలో భాగం కావడం తనకు చాలా ప్రత్యేకమైందని ఈ సందర్భంగా అతడు అన్నాడు.

"ఈ మధ్యే రిలీజైన కల్కి 2898 ఏడీ మూవీ చేయడంలో



అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ చెప్పడానికి నేను ఈ వీడియో చేస్తున్నాను. ఈ సినిమా సక్సెస్ మామూలు విషయం కాదు. ప్రభాస్ కు ఇది రొటీనే కావచ్చు. ఎందుకంటే అతని సినిమాలు రూ.1000 కోట్ల మార్క్ అందుకున్నాయి. కానీ నాకు మాత్రం ఈ కల్కి అనే ఓ భారీ ప్రాజెక్టులో భాగమైనందుకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఈ సినిమాను ఇప్పటికే నాలుగుసార్లు చూశాను. ప్రతిసారీ ఏదో ఓ కొత్త విషయం ఈ సినిమాలో నేను కొనుగొన్నాను" అని అమితాబ్ అన్నాడు.

కల్కి 2898 ఏడీ మూవీలో అశ్వత్థామ పాత్రలో అమితాబ్ అదరగొట్టాడు. ఈ సినిమాలో ప్రభాస్ తో అతడు చేసిన ఫైట్స్ హైలైట్ గా నిలిచాయి. నిజానికి ప్రభాస్ కంటే బిగ్ బీకే ఈ సినిమా ద్వారా ఎక్కువ పేరు వచ్చినట్లు కూడా పలువురు కామెంట్స్ చేశారు. ఇక ఇప్పుడు తాను రెండో భాగం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు కూడా అమితాబ్ చెప్పాడు.కల్కి 2898 ఏడీ ఓటీటీఇక కల్కి 2898 ఏడీ మూవీ 20 రోజులైనా కూడా బాక్సాఫీస్ దగ్గర దూసుకెళ్తూనే ఉంది. దీంతో ఈ మూవీ ఓటీటీ రిలీజ్ ఇప్పట్లో ఉండబోదని మేకర్స్ స్పష్టం చేశారు. రిలీజ్ డేట్ నుంచి పది వారాల తర్వాతే ఈ మూవీ ఓటీటీలో అడుగుపెట్టనుంది. ఆ లెక్కన సెప్టెంబర్ తొలి వారం లేదా ఆ తర్వాతే రావచ్చని భావిస్తున్నారు. ఇప్పటికే డొమెస్టిక్ వసూళ్లలో యానిమల్ రికార్డును బ్రేక్ చేసిన ఈ సినిమా.. షారుక్ జవాన్ పై కన్నేసింది.బాక్సాఫీస్ దగ్గర ఇటు తెలుగులో, అటు హిందీ, తమిళంలలోనూ ఈ మూవీకి పెద్దగా పోటీ లేకపోవడం కూడా కలిసి వస్తోంది.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com